321) భుపాళం

************************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు ( ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)

*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

************************************************************************************************

ప॥ మొదలనేయెచ్చరికతో మోసపోక యేపొద్దూ ।వెదకి హరికథలనే వినుచుండవలయు ॥

చ॥ వెలదులసుద్దులు వీనులను వింటేను ।పెలుచుజూపుల జూడ బ్రేమ పుట్టించు ।
మలసి యాచూపులు మనసున దగిలించు । తలపు మాటలాడ దమిరేచును ॥

చ॥ మగువలతోడుత మాటలాడదొరకొంటే ।నగినగి సంసారాలనంటు గల్పించు ।
తగిలిననవ్వులు తనువులు సోకింపించు ।మిగులా దనుసోకులే మించి వలపించును ॥

చ॥ సతులతో మోహము సంపదలు పోరించి ।అతిసంపదలు దేహి నజ్ఞాని జేయు ।
తతి నలుమేలుమంగపతి శ్రీవేంకటేశుడే ।గతియని కొలిచితే ఘనునిగా చేయును ॥